మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి




- ఆహ్లాదకరమైన వాతావరణంలో బెక్కెర గ్రామం
- నూతన గ్రామ పంచాయతీ ప్రారంభోత్సవం
- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



# పల్లెల అభివృద్ధికి కృషి




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పల్లెల అభివృద్ధికి కృషి చేస్తానని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని బెక్కెర గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు ఎంపీ పోతుగంటి రాములు, జడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీ సింగ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అంతకుముందు ప్రభుత్వ పాఠశాలను సందర్శించి సరస్వతి విగ్రహానికి పూలమాలలు వేసి కొబ్బరికాయ కొట్టారు, అనంతరం ఉపాధ్యాయులు రఘురాం తో మాట్లాడారు, విద్య బోధన ఏ విధంగా ఉంది, విద్యార్థుల సంఖ్య తెలుసుకున్నారు, ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం ముందు గ్రామ సర్పంచ్ పాండురంగారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బెక్కెర గ్రామం హర్లాదకరమైన వాతావరణంలో ఉందని, అందుకు కృషి చేసిన గ్రామ సర్పంచ్ పాండురంగారెడ్డిని ఎమ్మెల్యే అభినందించారు, విద్యావంతులు సర్పంచులు అయినప్పుడే గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధికి నోచుకుంటుందన్నారు, కల్వకుర్తి నియోజక ౕవర్గంలో ఉన్న ప్రతి గ్రామ పంచాయతీని అన్ని హంగులతో అభివృద్ధి పరుస్తానని ఎమ్మెల్యే కసిరెడ్డి పేర్కొన్నారు, అంతకు ముందు సర్పంచ్ పాండురంగారెడ్డి గ్రామంలో ఉన్న సమస్యలు, అభివృద్ధి పనుల గురించి ఎమ్మెల్యేకు వివరించారు, గ్రామాభివృద్ధికి తక్షణసాయంగా

మిగతా 2లో



## తెలంగాణ రాష్ట్రానికి మహబూబ్‌నగర్
# ఎడ్యుకేషన్ హబ్‌గా ఎదగాలి
### - ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్ అర్బన్ మేజర్‌న్యూస్ :** తెలంగాణ రాష్ట్రం లో మహబూబ్ నగర్ ఎడ్యుకేషన్ హబ్‌గా ఎదగాలని కోరుకుంటు న్నానని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఎన్‌టిఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్ ఇండియా జాతీయ సెమినార్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కళాశాల ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సెమినార్ హాల్‌ను పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎల్ బి లక్ష్మీకాంత్ రాథోడ్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యం.విజయ్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన చేసి సెమినార్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టాటా గ్రూప్ టిసియస్ వారి సేవలను గత పది సంవత్సరాలుగా వినియోగించుకోకుండా తెలంగాణ విద్యావ్యవస్థకు దూరం చేసారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, దావోస్‌లో టిసిఎస్ తో విద్య వ్యవస్థ అభివృద్ధి కి ఒప్పందం చేసారని ఆయన గుర్తు చేశారు. కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసుకున్న సెమినార్ హాల్ఎన్నో సెమినార్‌లను నిర్వహించుకు నేందుకు వేదిక

మిగతా 2లో

# ఏసీబీకి చిక్కిన కల్వకుర్తి సర్వేయర్




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి ఆర్డీవో కార్యాలయంలో భూ సర్వేయర్‌గా పనిచేస్తున్న వస్య నాయక్ శనివారం ఏసీబీ అధికారులకు చిక్కారు. ఉమ్మడి జిల్లా ఏసీబీ డిఎస్పీ శ్రీకృష్ణ గౌడ్ తెలిపిన వివరాలు వెల్దండ మండలం లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మమ్మద్ సిరాజ్ సన్నాఫ్ చోట మియా తన గ్రామంలో 5 ఎకరాల భూమి ఉందని, 2007లో పక్క పొలానికి చెందిన ఆంజనేయులుకు రెండు ఎకరాలు భూమి విక్రయించడం జరిగిందని తెలిపారు, మిగిలిన మూడు ఎకరాల భూమి తక్కువగా ఉందని అనుమానంతో వెల్దండ తాసిల్దార్‌కు సర్వే గురించి అప్లికేషన్ పెట్టుకోవడం జరిగిందన్నారు, గత సంవత్సరం మార్చి 20, 22న మండల సర్వేయర్ వచ్చి రిపోర్టు ఇవ్వడం జరిగిందని, ఆ రిపోర్టు అనుమానం

మిగతా 2లో

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యం

- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సి. దామోదర రాజనర్సింహ
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి 143 లక్షలతో శంకుస్థాపన
- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**అచ్చంపేట అర్బన్ మేజర్‌న్యూస్:** రాష్ట్ర వైద్య,ఆరోగ్య ,కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సి. దామోదర రాజనర్సింహ నాగర్ కర్నూల్ జిల్లా పర్యటనలో భాగంగా అచ్చంపేట నియోజకవర్గంలో నిర్మించిన ఏరియా హాస్పిటల్ ను స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణతో కలిసి సందర్శించారు అచ్చంపేట ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో ఎమర్జెన్సీ వార్డు క్యాజువాలిటీ, డయాలసిస్ వార్డులను పరిశీలించడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న డాక్టర్లు వైద్య సిబ్బందితో మాట్లాడారు. ఆసుపత్రిలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ విజ్ఞప్తి మేరకు ఏరియా హాస్పిటల్ లో 10 ఐసీయూ బెడ్ల ఏర్పాటు, తగినంత సిబ్బంది నియామకం, ఆస్పత్రి మౌలిక సదుపాయాల కల్పన కోసం సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తామని మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు నల్లమల ప్రాంత



మిగతా 2లో

## పల్లెల అభివృద్ధికి కృషి

(మొదటి పేజీ తరువాయి)



10 లక్షల రూపాయలు నిధులు కేటాయిస్తున్నట్లు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్పష్టం చేశారు, గ్రామంలో మిగిలి ఉన్న సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు వంద రోజుల్లోనే పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణాళిక ఏర్పాటు చేసినట్లు తెలిపారు, ఇప్పటికే రెండు గ్యారెంటీలు అమలు చేయడం జరిగిందని గుర్తు చేశారు, సంక్షేమ పథకాల కోసం ప్రజలు దరఖాస్తులు చేసుకున్నారని అధికారులు పరిశీలించిన అనంతరం లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు, రైతులకు కేఎల్ఐ ద్వారా సాగునీరు అందించేందుకు అసంపూర్తిగా ఉన్న పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు, కే ఎల్ ఐ ల్యాండ్ అక్యువేశన్ కోసం ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని తెలిపారు, ఎంపీ రాములు, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగులు నూతన గ్రామపంచాయతీ భవనంలో గ్రామ సర్పంచ్ పాండు రంగారెడ్డికి శాలువతో ఘనంగా సత్కరించి తన ఛాంబర్ లో కూర్చోబెట్టారు, అభివృద్ధి పనులకు 10 లక్షలు ఎమ్మెల్యే మంజూరు చేయడంపై గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ మనోహర, జడ్పిటిసి భరత్ ప్రసాద్, వైస్ ఎంపీపీ గోవర్ధన్, మాజీ జెడ్పిటిసి అశోక్ రెడ్డి, తోటపల్లి సర్పంచ్ శ్రీలత రాజేష్ రెడ్డి, నాయకులు విజయ్ కుమార్ రెడ్డి, ఆశాదీప్ రెడ్డి, జిల్లెల్ల రాములు, పుట్ట శేఖర్, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, దామోదర్ గౌడ్, రాకేష్ శర్మ, పాండు గౌడు, బాల్ రెడ్డి, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, గ్రామ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని అదే విధంగా ఆసుపత్రిలో తగినంత సిబ్బందినీ నియమించి వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. అచ్చంపేట మున్సిపాలిటీ పట్టణ పరిధిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి 143 లక్షలతో శంకుస్థాపన చేశారు. పర్యటనలో భాగంగా నియోజకవర్గంలోని రంగపూర్ లో ఉన్న ప్రముఖ దర్గా హజ్రత్ సయ్యద్ నిరంజన్ షావలి దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు కార్యక్రమంలో డిఎంహెచ్ఓ సుధాకర్ లాల్. ఆర్డీవో గోపిరాం.తారసింగ్. తరుణ్. మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహ గౌడ్. మున్సిపల్ కమిషనర్. కౌన్సిలర్ గౌరీ శంకర్. సునీత రెడ్డి, నూరి బేగం బాబా, సంధ్య చందు, అడ్వకేట్ రాజేందర్. కాషన్న యాదవ్, వైద్య సిబ్బంది అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన కల్వకుర్తి సర్వేయర్

(మొదటి పేజీ తరువాయి)

ఉందని ప్రైవేట్ వ్యక్తులతో సర్వే చేయించగా 10 గుంటలు భూమి తక్కువగా ఉందని తేలిందన్నారు, జులై 20, 23న ఆర్డీవోకు సర్వే గురించి అప్లికేషన్ పెట్టడం జరిగిందని, ఆ సర్వే ఆర్డిఓ కార్యాలయంలోని సర్వే వస్య నాయక్ సర్వే చేయడం జరిగిందన్నారు, దానికి సంబంధించిన సర్వే రిపోర్టు పంచనామ కాపీని ఇవ్వాలని కోరగా పదివేల లంచం అడిగారని, అందుకుగాను ఈనెల 18న 8 వేలకు ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందని తెలిపారు, మహ్మద్ సిరాజ్ ఏసీబీ అధికారులకు ఆశ్రయించడం జరిగిందని ప్రణాళిక బద్ధంగా మా బృందంతో కలిసి సాయంత్రం పట్టుకోవడం జరిగిందని పేర్కొన్నారు, విచారణ అనంతరం ఎసిబి కోర్టుకు పంపడం జరుగుతుందని ఏసిబిడిఎస్పి శ్రీకృష్ణ గౌడ్ తెలిపారు, ఏసీబీ అధికారుల బృందం తదితరులు పాల్గొన్నారు.

## పేదలు, రైతులు సాధికారత సాధించిన నాడే భారత్ సాధికారతను సాధించినట్లవుతుంది

### - మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్



**రాజాపూర్, మేజర్‌న్యూస్:** పేదలు, రైతులు, మహిళలు, యువజనులు సాధికారత సాధించిన నాడే భారత్ సాధికారతను సాధించినట్లవుతుందని మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ పేర్కొన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ శ్రీకారం చుట్టిన వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా ఆయన రాజాపూర్ మండల కేంద్రంలో పలువురికి మన సంకల్పం వికసిత్ భారత్ పేరు పై ఉన్న నూతన సంవత్సర క్యాలెండర్స్ ను అందజేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు వనపర్తి నర్సింలు, బీజేవైఎం మండల అధ్యక్షులు ఆదిత్య, అల్లే మధు, పలువురు అధికారులు, రాజాపూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## రంగాపూర్ రైస్ మిల్లులో సివిల్ సప్లై అధికారుల తనిఖీలు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రెవిన్యూ డివిజన్ పరిధిలోని వంగూరు మండలం రంగాపూర్ గ్రామంలో దేవేంద్ర రైస్ మిల్లులో సివిల్ సప్లై అధికారులు శనివారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సివిల్ సప్లై డిటి రవికుమార్ మాట్లాడుతూ రంగాపూర్ లోని దేవేంద్ర రైస్ మిల్లులో రేషన్ బియ్యం ఉన్నాయని సమాచారం రావడంతో తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు, రైస్ మిల్లులో ఉన్న బియ్యాన్ని శాంపిల్స్ సేకరించడం జరిగిందని ల్యాబ్ కు పంపిన అనంతరం రిపోర్ట్ ఆధారంగా మిల్లు యజమానిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిటి రవికుమార్ పేర్కొన్నారు, పెండింగ్ లో ఉన్న సి ఎం ఆర్, ఎఫ్ సి ఐ బియ్యాన్ని మిల్లర్ లు సకాలంలో పెట్టాలన్నారు, మిల్లర్ లు అక్రమ రేషన్ బియ్యం దందాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సివిల్ సప్లై డిటి రవికుమార్ హెచ్చరించారు, ఆయన వెంట ఏ ఎస్ ఐ, పోలీస్ సిబ్బంది, సివిల్ సప్లై సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అక్రమ రేషన్ బియ్యం తరలిస్తే కఠిన చర్యలు తప్పవు : డిఎస్పి సత్యనారాయణ



**మరికల్ మేజర్ న్యూస్ :** మరికల్ మండల కేంద్రంలో స్థానిక సీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నారాయణపేట డిఎస్పి సత్యనారాయణ మాట్లాడుతూ సమాజంలో అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం ను తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోబడతావని తెలిపారు. గ్రామాల్లో ప్రజల నుంచి తక్కువ ధరకు పిడిఎస్ బియ్యం కొంటూ ఆ బియ్యంలో పక్క రాష్ట్రాలకు ఎక్కువ ధరకు అమ్ముతున్నారు ప్రజలు ఈ విషయంపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయొచ్చని తెలిపారు సివిల్ సప్లై వారి సహకారంతో మేము కేసు దర్యాప్తు చేయడం జరుగుతుంది. కొందరు వ్యాపారస్తులు ఈ అక్రమ బియ్యం తరలించడం ద్వారా అసలైన నిరుపేద ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు అని అన్నారు మా పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వండి ఎలాంటి అక్రమాలు నిర్వహిస్తే మాకు ఫిర్యాదు చేయండి ప్రజలకు మా పోలీస్ అధికారులు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారని చెప్పారు ఈ కార్యక్రమంలో మరికల్ సీఐ రాజేందర్. ధన్వాడ ఎస్సై రమేష్. మరికల్ ఎస్సై హరిప్రసాద్ రెడ్డి. నర్వా ఎస్సై సి కురుమయ్య పాల్గొన్నారు.

## పొదుపు ద్వారా నలుగురికి సహాయం చేసే అవకాశం ఉంటుంది

### - అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్ :** ఆరెకటిక మహిళా సభ్యులు పొదుపు సంఘం ఏర్పాటుచేసుకొని దాదాపు 8 ఎండ్లు నిర్వహించి నేడు అట్టి పొదుపు డబ్బులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ చేతుల మీదుగా సభ్యులకు పంపిణీ చేయడ%శీ% జరిగింది అచ్చంపేట మున్సిపల్ కార్యాలయం దగ్గర నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ ఎడ్ల నర్సి%శీ%హ్మ గౌడ్ ,కౌన్సిలర్ భౌరమోని గౌరీశంకర్ , ఆరెకటిక జాతీయ కార్యదర్శి మండికారి బాలాజీ, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు కాశన్న యాదవ్, దుర్గాభవాని మహిళా సంఘం అధ్యక్షులు మండికారి లక్ష్మీబాయి, ఆరె కటిక తాలూకా అధ్యక్షుడు లింగకారి బాలాజీ, పట్టణ అధ్యక్షుడు మండికారి లక్ష్మణ్, మంగళగిరి రాజు, మండికారి దత్తాజీ, డి. సక్కుబాయి, మండికారి ఝాన్సీ, లష్కర్ భవాని, వైష్ణవి, నర్సుబాయి, శాంతాబాయి, కమల బాయి, ఉషాబాయి, మండికారి జా%శీ%గీర్ జీ ,మల్లాజీలు పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ పొదుపు ద్వారా నలుగురికి సహాయం చేసే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ పొదుపు సంఘాన్ని విజయవంతంగా నడిపించిన సభ్యులను అభినందించారు. అదేవిధంగా వారికి కమ్యూనిటీ భవనం కట్టుకోవడానికి త్వరలోనే స్థలం కేటాయించనున్నట్లు తెలపడంతో సభ్యులు ఆనందం వ్యక్తం చేసి ఎమ్మెల్యేనీ శాలువాతో సత్కరించారు.

## విద్యార్థులు యుక్త వయసులో ఆకర్షణకు గురికారాదు ఎస్సై రమేష్



**ధన్వాడ మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ధన్వాడ మండలం, కొండాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పోలీస్ కళాబృందం వారు పలు సామాజిక అంశాలు: అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, బాల్యవివాహాలు, చైల్డ్ లేబర్, అతిగా సెల్ఫోన్ వినియోగం, సైబర్ నేరాలు, రోడ్డు భద్రత నియమాలు, దొంగతనాలు, మూఢనమ్మకాలు, యుక్త వయసులో యువత ఆకర్షణ, అనే అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు మాటల ద్వారా పాటల ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ధన్వాడ ఎస్సై రమేష్ గారు మాట్లాడుతూ విద్యార్థులు స్కూల్, కాలేజ్ వయస్సు వచ్చేసరికి ఆకర్షణకు ప్రేమ, వ్యామోహానికి గురై జీవితాలు నాశనం చేసుకోవడం జరుగుతుందని అలాంటి వాటికి దూరంగా ఉండాలని చదువుకునే వయసులో మనం అనుకున్న లక్ష్యాన్ని, ఒక గోల్ ని ఏర్పాటు చేసుకుని దాన్ని సాధించేవరకు బాగా కష్టపడి చదువుకోవాలని ఎలాంటి ఆకర్షణకు గురికాకుండా మన దృష్టి అంతా చదువు మీదనే ఉండాలని అలాగే తమ తల్లిదండ్రులు చేసే కష్టాన్ని దృష్టిలో ఉంచుకొని మనం కష్టపడి బాగా చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు, మన ఊరికి, జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు తెలిపారు. అలాగే చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, కళాబృందం పోలీసులు సురేందర్ గౌడ్, శేఖర్, లింగన్న, రుక్యా నాయక్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎడ్యుకేషన్ హబ్‌గా ఎదగాలి

(మొదటి పేజీ తరువాయి)

కావాలి అని ఆయన ఆకాంక్షించారు. 20 సంవత్సరాలుగా ఎన్నో వేల మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దిన విద్యాలయం అభ్యున్నతికి పూర్వ విద్యార్థులు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. కళాశాలకు కావాల్సిన అన్ని రకాల అవసరాలు ప్రభుత్వమే తీర్చిన అక్కడ అక్కడ మిగిలిన కొన్ని అభివృద్ధి పనులకు తనవంతుగా ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. కానీ, పూర్వ విద్యార్థుల యూనియన్ ఒకటి ఏర్పాటు కావాలని వారందరూ డబ్బు రూపంలోనే కాకుండా, విద్యను అందించిన ఈ విద్యా సంవస్థకు సపోర్ట్ గా తమకు తోచిన రీతిలో మహబూబ్ నగర్ జిల్లా కు మణిహారం అయిన కళాశాల ను అన్ని విధాలా అభివృద్ధి చేసుకుందా అని ఆయన చెప్పారు. తెలంగాణ రాష్ట్రం లోనే నెంబర్ వన్ కళాశాలగా ఎన్‌టిఆర్ డిగ్రీ కళాశాల కు గుర్తింపు వచ్చేవిధంగా అందరూ కలిసి కృషి చేద్దాం అని ఆయన చెప్పారు. కార్యక్రమంలో పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎల్‌బి లక్ష్మీకాంత్ రాథోడ్ మాట్లాడుతూ డిజిటల్ ఎడ్యుకేషన్ అనేది యూనివర్సల్ ఎడ్యుకేషన్ కావాలి ఇప్పుడు ప్రపంచం అంతా టెక్నాలజీ వైపు పరుగులు పెడుతుంది ఈ సమయంలో విద్యార్థులకు డిజిటల్ విద్యను మరింత అందుబాటులోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం కూడా భావిస్తుంది ఇందులో భాగంగా ఓపెన్ లెర్నింగ్ కోర్సెస్ ,స్కిల్ డెవలప్మెంట్ ,డాటా అనాలసిస్ ,క్లౌడ్ కాంపిటీషన్ ,సైబర్ సెక్యూరిటీ వంటి వాటిపై అవగాహన ఏర్పడింది. పాలమూరు యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ గిరిజా మంగతాయారు మాట్లాడుతూ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అందిస్తున్న ఎన్నో డిజిటల్ ఆప్స్ పై అవగాహన పెంచుకొని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రొ మధుసూదన్ రెడ్డి, ఎన్‌టిఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్. డాక్టర్ యం. విజయ్ కుమార్, సెమినార్ కన్వీనర్ టి. రాజేశ్వరి, ఓయు ప్రొఫెసర్ ముఖ్య వక్త ఐ. శేఖర్, యంవియస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, డాక్టర్ కె. పద్మావతి, నాగేంద్ర స్వామీ, చెరుకుపల్లి రాజేశ్వర్ రెడ్డి, రిసోర్స్ పర్సన్స్ మరియు కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మక్తల్ సీహెచ్‌సీ తనిఖీ చేసిన డీఎంహెచ్ వో డాక్టర్ సౌభాగ్య లక్ష్మి



**మక్తల్, రూరల్ మేజర్ న్యూస్:** మక్తల్ పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను డీఎంహెచ్ వో డాక్టర్ సౌభాగ్య లక్ష్మి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో గర్భిణీలకు అందుతున్న సేవలను పరిశీలించారు. డీఎంహెచ్‌వో మాట్లాడుతూ ఆసుపత్రిలో చిన్నారులకు పచ్చ కామెర్లు వచ్చినా అలాంటి వారి కోసం ప్రత్యేక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గర్భిణీ స్త్రీలు మూడో, నాలుగో చెకప్ కోసం మక్తల్, మాగనూరు, ఉట్కూర్, నర్వ మండల ప్రజలకు మక్తల్ సీహెచ్‌సీలో సదుపాయాలు కల్పించామని, ప్రత్యేక వైద్యులు సైతం ఉన్నారని తెలిపారు. ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ పార్వతి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం

### - ముగ్గురు మృతి, మరో ముగ్గురికి తీవ్ర గాయాలు



**గద్వాల మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణం జమ్మిచేడు సమీపంలో డివైడర్ కు కారు ఢీకొన్న సంఘటన శనివారం చోటు చేసుకుంది. కారులో ఉన్న 6 మందిలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. గద్వాలలోని ఓ వైద్యుని కుమార్తె పుట్టిన రోజు వేడుకలకు హాజరై గద్వాల నుండి పెబ్బేరు కు వెళ్తుండగా జమ్మిచేడు సమీపంలో అర్ధరాత్రి ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో మృతులు నరేష్(23)-మల్దకల్, పవన్ కుమార్(28)-పెబ్బేర్, ఆంజనేయులు(50)-గద్వాలలు అక్కడికక్కడే మృతి చెందగా మరో ముగ్గురు గోవర్ధన్-మైలగడ్డ, నవీన్-పాల్వాయి,మహబూబ్-గద్వాల లకు తీవ్ర గాయాలు కావడంతో ముగ్గురిని జిల్లా కేంద్రంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలను పరామర్శించిన గడ్డం కృష్ణారెడ్డి



**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల పట్టణం జములమ్మ రోడ్డు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆంజనేయులు, పవన్ కుమార్, నరేష్ లు మృత్యువాతపడగా వారి కుటుంబాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మెన్ , బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు చేరుకుని పరామర్శించారు. క్షతగాత్రుల కుటుంబాల వారికి దైర్యం చెప్పారు. ఎమ్మెల్యే బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి ద్వారా ప్రభుత్వ పరంగా ఆదుకునేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట పుటన్ పల్లి సర్పంచ్ హర్షవర్ధన్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు నవీన్ రెడ్డి, కురుమన్న, తిరుమల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## బీచుపల్లి పుణ్యక్షేత్రంలో సీతారాముల కళ్యాణం



**ఇటిక్యాల మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలంలోని బీచుపల్లి క్షేత్రములో కృష్ణానది సమీపంలో గల శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో సోమవారం అయోధ్య రాముల వారి ప్రతిష్ట సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించబడును. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పాత్రులు కాగలరని అయోధ్య రామని ప్రతిష్ట తదనంతరం కళ్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ మేనేజర్ సురేంద్ర రాజు తెలియజేశారు.

# ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

### - కలెక్టర్ బి.ఎమ్ సంతోష్





**గద్వాల మేజర్‌న్యూస్:** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు సీటుబెల్టు, హెల్మెట్ ధరించి వాహనం నడిపేలా ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ బి.ఎమ్ సంతోష్ తెలిపారు. శనివారం కలెక్టర్ ఛాంబర్లో జాతీయ రోడ్ భద్రత మాసోత్సవం 2024 సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ మాసోత్సవాల పోస్టర్ లను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా నిబంధనలు పాటించడం ద్వారా సురక్షితమైన ప్రయాణం చేయవచ్చని, ప్రమాదాలకు గురయ్యే అవకాశం తక్కువగా ఉంటుందని తెలిపారు జిల్లాలో రోడ్డు భద్రతా మాసోత్సవాలు సందర్భంగా ప్రజలకు రోడ్డు భద్రతా నిబంధనలపై ప్రత్యేక కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అనేక ప్రమాదాల నుండి రక్షిస్తుందని తెలిపారు. కారు నడిపే వారు, ప్రయాణించే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని, మొబైల్ మాట్లాడుతూ వాహనం నడుపరాదని, మద్యం సేవించి వాహనం నడుపరాదని తెలిపారు. ప్రయాణికులను గమ్యస్థానానికి చేరవేసే ఆటోలు, జీపులు ఇతర ప్రైవేట్ రవాణా వాహనాలు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని తెలిపారు. వాహనదారులు రహదారులలో విధించిన వేగ పరిమితిని మించి అతివేగంగా ప్రయాణం చేయరాదని, తప్పనిసరిగా నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. వాహనాల మధ్య తగినంత దూరం పాటించాలని, కాపలా లేని రైల్వే క్రాసింగ్ వద్ద జాగ్రత్త పాటించాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద జాగ్రత్త వహించాలని, వాహనాన్ని ఎడమ వైపు, కుడి వైపు వెళ్ళేప్పుడు తప్పనిసరిగా ఇండికేటర్లు ఉపయోగించాలని, అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలకు దారి ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి పురుషోత్తం రెడ్డి, డీ.ఆర్.డి.ఏ అధికారులు ఉమాదేవి,నాగేంద్రం, డిపిఆర్ఓ చెన్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## కళామణి అవార్డు అందుకున్న ఎర్రవల్లి శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థి



**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా మహతి హార్ట్ థియేటర్స్ వేదికశ్రీ త్యాగరాయ గాన సభ ప్రధాన మందిరం. చిక్కడపల్లి హైదరాబాద్ ఆధ్వర్యంలో జరిగిన మధురనాట్యకాంతి మకర సంక్రాంతి ప్రశంస పత్రం అందుకున్న జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థిని 10వ తరగతి చదువుతున్న వింధ్యశ్రీ కి కళామణి అవార్డు అందుకున్నందుకుగాను పాఠశాల చైర్మన్ గోవర్ధన్ రెడ్డి ఆ యొక్క విద్యార్థిని అభినందించడం జరిగినది. డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నృత్యం పరమ పవిత్రమైన కళా స్వరూపం మానవ జీవితంలో ధార్మిక వైభవం నవరసం మనోహరం అభినయ వాచక అంగికం సామాగ్ర మహానాటి స్వరూపం కలకు అంకితమై బాల్యం నుండే నాట్యభ్యాసంతో శెట్టి అమరేష్ వద్ద ఈ శాస్త్రాన్ని అధ్యయనం చేస్తూ పలు మహాకళ వేదికలపై దివ్య నర్తకణంతో ప్రేక్షక మహాశయులను ఆనంద వసంత లోకాలలో విహరింపజేస్తున్న మీ నిరంతర సాధన అర్హనీయం. అభిలసనీయం. మన సంస్కృతిని ఆరాధిస్తూ నాట్య రూపంలో పరిపోసిస్తున్న మీ తల్లిదండ్రులకు నమస్కరిస్తూ మీ ప్రతిభను అభినందిస్తూ మహతి ఆర్ట్ థియేటర్స్ ప్రతిష్టాత్మక కళామని బిరుదుతో సత్కరిస్తున్నందుకుగాను మీరు మా పాఠశాల విద్యార్థినిగా కొనసాగుతున్నందుకుగాను అభినందిస్తున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి కరస్పాండెంట్ మధులిక రెడ్డి, ప్రిన్సిపాల్స్ నందిని కేని, వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

## ఉపాధ్యాయులు విద్యార్థుల పైన అనునిత్యం పరిశీలన ఉండాలి



**ఉట్కూర్ మేజర్ న్యూస్ :** ఉట్కూర్ మండలం కేంద్రం లోని యం, పి, యూ, పి, యస్,నిదుగుర్తి గ్రామంలో పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రులు - సమావేశం (పీ,టీ,యం)లో విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి పాఠశాలప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు మనకు విలువైన ఆస్తి మంచి భవిష్యత్తు ఇవ్వలనేది మనందరి లక్ష్యం.తో వారిని సమాజంలో మంచి విద్యార్థిగా చదువులో, నడవడికలో అన్నిట్లో ఉత్తములు చేసినప్పుడే మన ఇల్లు, పాఠశాలతో పాటు గ్రామం, దేశం అభివృధి చెందుతుంది ఇందుకు మనం అందరం సమిష్టిగా నిర్ణయాలు తీసుకుని అమలు పర్చవల్సిన బాధ్యత ఉంది. ముఖ్యంగా బాలికలు చదువుకుంటే ఆ ఇల్లు మారిపోతుంది అలాంటి బాలికలను బాల్య వివాహాలు జరగకుండా వారికి ఉన్నత చదువులు అందేలా చూడాల్సిన బాధ్యత అందరి పైన ఉంది." బేటి బచావో - బెటి పడవో" అనే కార్యక్రమాలు అమ్మాయిల విద్యా అభివృద్ధి కోసం తీసుకొచ్చినవే అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి ఉపాధ్యాయులు పద్మ, సునీత, వెంకటప్ప, సుజాత, సలాం, లియాకట్,శ్రీనివాస్, ఆంజనేయులు పాల్గొన్నారు.

## 22న ఒక పూట సెలవు అధికార దుర్వినియోగం

**అలంపూర్ మేజర్‌న్యూస్:** అయోధ్యలో రామ్ లల్లా ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో ఉద్యోగులు పాల్గొనేందుకు వీలుగా ఈనెల 22న ఒక పూట సెలవును ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం ద్వారా అధికార దుర్వినియోగానికి పాల్పడిందని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రాజు ఒక ప్రకటన విడుదల చేశారు. 22వ తేదీ మధ్యాహ్నం రెండున్నర గంటల వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు కేంద్ర సంస్థలు పారిశ్రామిక సంస్థలు మూతపడతాయని ప్రకటిస్తూ ప్రభుత్వం ఆఫీస్ మెమోరండంజారీ చేసిందని బిజెపి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఇదే విధమైన చర్యలు తీసుకున్నట్లు వార్తలు వచ్చాయని పూర్తిగా మతపరంగా జరగాల్సిన వ్యవహారంలో ప్రభుత్వం రాజ్యం నేరుగా జోక్యం చేసుకునే దిశగా వేసిన మరో అడుగని విమర్శించారు ఉద్యోగులు తమ మత విశ్వాసాలు వ్యవహారా శైలికి సంబంధించి వ్యక్తిగత ఇష్టాలకు అనుగుణంగా ఎంపిక చేసుకునే హక్కు కలిగి ఉంటారని కానీ ఇటువంటి సర్కులర్ జారీ చేయడం ద్వారా ప్రభుత్వం తన అధికారాలను తీవ్రంగా దుర్వినియోగ పరిచిందని అన్నారు రాజ్యం ఎలాంటి మత రంగును కలిగి ఉండరాదని పేర్కొంటున్న రాజ్యాంగానికి సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వ చర్యలు ఉన్నాయని విమర్శించారు.

## విద్యార్థులకు పోటీపరీక్షలు ఎంతో అవసరం : ఎంఎన్ఓ శ్రీనివాసరెడ్డి



**వీపనగండ్ల (మేజర్ న్యూస్ ):**పాఠశాల స్థాయిలో నిర్వహించే పోటీపరీక్షలు విద్యార్థులకు ఎంతో అవసరమని ఎంఎన్ఓ శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం వీపనగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గణిత మేధావి రామానుజన్ జయంతిని పురస్కరించుకొని మండల స్థాయి మ్యాథమెటిక్ ట్యాలెంట్ టెస్ట్ ను నిర్వహించడం జరిగింది. టెస్ట్ లో తెలుగు మీడియం స్థాయిలో వీపనగండ్ల కేజీబీవీ విద్యార్థిని మల్లీశ్వరి మొదటి విజేతగా రెండో విజేతగా స్థానిక బాలికొన్నత పాఠశాల విద్యార్థిని భరణి మూడో విజేతగా కేజీబీవీ వీపనగండ్లకు చెందిన మౌనిక ఎన్నికయ్యారు. ఇంగ్లీష్ మీడియం విభాగంలో మొదటి విజేతగా బి.చరణ్ తేజ వీపనగండ్ల బాలుర ఉన్నత పాఠశాల రెండో విజేతగా కల్వరాల జడ్పీ పాఠశాల విద్యార్థి వినోద్ కుమార్ మూడో విజేతగా బి. శివ జడ్పీ పాఠశాల ఎన్నికావడం జరిగింది. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఈ నేల 22న జిల్లా స్థాయిలో పోటీ పరీక్ష ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు కృష్ణయ్య, శేఖర్ నాయుడు, మహేష్, కేశవులు, గోపాల్, రాజు, జ్యోతి సిఆర్పి వెంకటేష్ పాల్గొన్నారు.

## విద్యార్థుల విద్యా సామర్థ్యాన్ని పెంపొందించాలి




**ఇటిక్యాల మేజర్‌న్యూస్:** మండలపరధిలోని శనగపల్లె గ్రామమును జిల్లాపరిషత్ ఉప ముఖ్యకార్య నిర్వాహణ అధికారి ముషాహిదా బేగం శని వారం సందర్శించారు. గ్రామములోని ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విధార్థిని, విద్యార్థుల యొక్క సమర్థ్యలను పరిశీలించి, విద్యార్థిని, విద్యార్థులు హాజరు శాతం తగ్గకుండా క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలని ఆమె కోరారు. నాణ్యమైన మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందివ్వాలని వంట ఏజెన్సీ వారికి ఆదేశించారు. అనంతరం గ్రామములోని అంగన్వాడీ కేంద్రంను సందర్శించి, బలమైన పౌష్టిక ఆహారం విద్యర్థిని, విద్యార్థులకు ఇవ్వాలని అంగన్వాడీ కార్యకర్తల కు ఆదేశించారు. ఈ కార్యక్రమములో ఆమె వెంట ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు ఉన్నారు.

## జనవరి 22న సెలవు ప్రకటించలి - తపస్



**మహాబుబ్‌నగర్ అర్బన్ మేజర్‌న్యూస్:** జనవరి 22న అయోధ్యలోని రామాలయం లో శ్రీరామ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరుగుతున్న సందర్భంగా జిల్లాలో ప్రభుత్వ సంస్థలకు సెలవు ప్రకటించగలరని తెలంగాణ ప్రాంత ఉపా ధ్యాయ సంఘం తపస్ పాలమూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొల్లం సునీల్ కుమార్, గడ్డం బాబు నాయుడు మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ ఎటి శంకర్‌కు శానువారం తపస్ పాలమూరు జిల్లా శాఖ పక్షాన వినతి పత్రమిచ్చారు. గత 500 సంవత్సరాలుగా రామాలయ పునర్నిర్మాణం ప్రతి భారతీయుల కల అని ఆ కల సాకారం అయ్యే రోజున దేశమంతా సంబరాలు చేసుకుంటారని మరియు ప్రత్యేక పూజలు ఉంటాయి కనుక అందరూ ఆ కార్యక్రమాల్లో పాల్గొనడానికి వీలుగా సెలవును ప్రకటించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## ఎస్సీ బాలికల హాస్టల్ భవన ఏర్పాటుకై ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డికి విజ్ఞప్తి



**మహబూబ్‌నగర్ అర్బన్ మేజర్‌న్యూస్:** జిల్లా స్టేడియం మైదానం పక్కన పూర్వం ఎస్సీ గర్ల్స్ హాస్టల్ నిర్వహణ ఉండేది, శిథిలా వస్థల కారణంగా అద్దె భవనాల్లో కొనసాగింపు చేస్తున్నారు. అక్కడ వసతులకు కొరత కారణంగా బాలికలు ఇబ్బంది పడుతున్నారు, పూర్వ ఎస్సి గర్ల్స్ హాస్టల్ ఉన్న స్థలంలోనే నూతన భవనం ఏర్పాటు చేయడం ద్వారా ఎస్సీ బాలికలకు మేలు కలుగుతుందని ఎమ్మెల్యే యేన్నాం శ్రీనివాస్ రెడ్డికి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శనివారం వినతి పత్రం ఇచ్చారు. ఎమ్మెల్యే స్థలం పరిశీలన చేసి భవన నిర్మాణం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారని విద్యార్థి సంఘ సభ్యులు తెలిపారు.కార్యక్రమంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి కమలాకర్ మాదిగ, దేవరాజు మాదిగ, ఎఐఎస్ఎఫ్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు లక్ష్మణ్, శేఖర్ పిడిఎస్ యుఅధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు మారుతి, సీతారాం, మధుసూదన్, పియు పి చైర్మన్, బతిని రామ్, విద్యార్థి నాయకులు రాము, శివ తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ



**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య శనివారం టిఎస్టియు క్యాలెండర్ను జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు %=%.రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మల్లికార్జున జిల్లా ప్రధాన కార దర్శి, మురళీధర్ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ పి జగపతి రెడ్డి రాష్ట్ర కార్యదర్శి ఏ నాగరాజు జిల్లా గౌరవ అధ్యక్షులు ఎంఏ ఇమ్మానియేల్ ఇటిక్యాలమండలం అధ్యక్షులు బిసన్న. పాల్గొనడం జరిగింది.

# న్యాయ వ్యవస్థ పై నమ్మకం ఉండాలి

### - జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి. సబిత



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** సమాజంలోని ప్రతి ఒక్కరికి న్యాయ వ్యవస్థ పై నమ్మకం ఉండాలని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి సబిత విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులకు శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్ కు ముఖ్యఅతిథిగా హాజరైన సీనియర్ సివిల్ జడ్జ్ సబిత మాట్లాడుతూ.మనం బాగుండాలి మన పక్క వారు కూడా బాగుండాలని మొదటగా విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. ఏ వయసులో చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలో విద్యార్థులు గ్రహించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇతరుల పట్ల కృతజ్ఞతా భావంతో. సేవా భావంతో ఉన్నప్పుడు సమాజం గౌరవిస్తుందని అన్నారు. సమాజంలో ఎన్ని చట్టాలు ఉన్నాయి ఆ చట్టాలను ఏ విధంగా ఉపయోగించుకోవాలో తెలుసుకోవాలన్నారు.చట్టాలు ఎందుకు ఏర్పడతాయి అంటే ప్రతి ఒక్కరు డిసిప్లిన్ గా ఉండటానికి అని అన్నారు. వినియోగదారుల రక్షణ చట్టం. సమాచార హక్కు చట్టం. తదితర చట్టాలపై ప్రతి ఒక్కరికిఅవగాహన కలిగి ఉండాలన్నారు. ఆకాశంలోసోలార్ సిస్టంలో నవగ్రహాలు ఒక పద్ధతి ప్రకారం వాటికి నిర్దేశించిన కక్షలు తిరుగుతున్నట్లు మనం కూడా సమాజంలో ఎవరి పద్ధతిలో వారు స్నేహభావంతో పక్క వారికి ఇబ్బంది కలగకుండా జీవించాలన్నారు. మహనీయులు పెద్దలు మహాత్మా గాంధీ డాక్టర్ అంబేద్కర్. ఈ సొసైటీ కి ఒక పద్ధతిని నేర్పారు అందుకే వారు మహనీయులయ్యారు. మనం కూడాఒక పద్ధతి ప్రకారం జీవించాలని అన్నారు. విద్యార్థులకు నాలెడ్జ్ పెరగాలి. నావల్ల ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలవకూడదనేది ఒక ఆటిట్యూడ్రావాలి. సక్సెస్ సెల్ఫ్ కాన్ఫిడెన్స్ ప్రతి ఒక్కరికి సేవ చేసే గుణం ఉండాలి సేవ పూర్వకంగా జీవించే విధంగా ముందుకు సాగాలి. మోటివేషన్ చేసే విధంగా నేను నా ఊరు నా జిల్లా నా రాష్ట్రం నా దేశం ప్రపంచం బాగుండాలని ఉద్దేశం ప్రతి ఒక్కరిలో ఉన్నప్పుడు ఏదైనా సాధిస్తామని గుర్తుంచుకోవాలన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు చిన్నపిల్లలకు వృద్ధులకు వికలాంగులకు ఉచితమైన న్యాయం అందించడం జరుగుతుందని. దీని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఇక్కడికి వచ్చే ప్రతి వారికి న్యాయం అందుబాటులో ఉంటుందని ఆమె తెలిపారు.ఈ సదస్సులో మధుసూదన్ రావుఅడ్వకేట్. బోనాసి రామ్ చందర్ అడ్వకేట్ హైకోర్టు మెంబర్. శ్యాం ప్రసాద్ రావు అడ్వకేట్. శ్రీరామ్ అడ్వకేట్. పాఠశాల ప్రిన్సిపల్ సుమతి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీరాముడి చిత్రపటం వేసిన భవసార క్షత్రియ మహిళలు



**మక్తల్, రూరల్ మేజర్ న్యూస్:** మక్తల్ మండల కేంద్రంలో శ్రీరాముడి చిత్రపటాన్ని ముగ్గుల ద్వారా వేసి రామ నామాన్ని జపించారు మహిళలు మక్తల్ స్థానిక భవాని మాత దేవాలయంలో భవసార క్షత్రియ సమాజ్ కు చెందిన మహిళలు రాముని చిత్రపటంతో పాటు రాముని ఆలయాన్ని ముగ్గు ద్వారా వేసి రామ నామాన్ని జపించారు ఆలయంలో రాముని విగ్రహాహం ప్రతిష్టాపన సందర్భంగా మూడు రోజుల ముందు నుంచి భవసార మహిళలు ఉత్సవాలు జరుపుకుంటున్నారు మొదటి రోజున శ్రీరాముడి చిత్రపటం తో పాటు రాముని ఆలయం చిత్రపటం వేసి రామ నామాన్ని జపించారు మహిళలు ప్రతి ఒక్క మహిళ శ్రీరాముడి విగ్రహ ప్రతిష్టాపన రోజు సాయంత్రం ఐదు దీపాలను వెలిగించి రామనమాన్ని జపించాలంటూ తెలిపారు ఎన్నో సంవత్సరాల హిందువుల కళ శ్రీరాముడి దేవాలయం కట్టడం భారత ప్రధాని నరేంద్ర మోడీకే సాధ్యమైందని సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షురాలు బోడికే రేణుక బాయ్, బహుసార క్షత్రియ సమాజ ప్రెసిడెంట్ నౌలె రంజన, వైస్ ప్రెసిడెంట్ మహేంద్ర కర్ విజయలక్ష్మి, పట్కే లక్ష్మీబాయి నౌలే అనసూయ భాసుఖర్ లక్ష్మి గాయత్రి, నీంకర్ మాధురి, సావిత్రి , అనిత, బి.రేఖ, బి.కృష్ణవేణి, బి సంగీత, సురేఖ, ప్రియాంక, శైలు, ఎన్. సురేఖ, ఎన్ రుక్మిణి, కె.వరలక్ష్మి, ఎన్ భానుప్రియ, ఎం. సుభద్ర, కె.భాగ్య, బాసర్ యూత్ ప్రెసిడెంట్. శ్రీనివాస్. బి.అంబదాసరావు. రంగాల్ జీవన్ రావు.

## విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందజేత -స్వామివివేకానంద యువతకు ఆదర్శం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో వివేకానంద 162వ జయంతి సందర్భంగా పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందించడం జరిగింది. సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్ మాట్లాడుతూ యువత చదువు తో పాటు క్రీడల్లో రాణించాలని స్వామివివేకానంద జీవిత చరిత్ర ప్రతి ఒక్కరు చదువుకోవాలని సూచించారు. రానున్న రోజుల్లో సేవా కార్యక్రమాలు విస్తృతం చేయబోతున్నామని తెలిపారు. కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ బాలు నాయక్ మాట్లాడుతూ సేవా బృందం యువకులు ఇలాంటి సేవా కార్యక్రమలు చేయడం అభినందనీయమని ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమల్లో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మనీష్ గౌడ్, సభ్యులు సతీష్, చింటూ, హర్షిత్ ఉపాధ్యాయులు చెన్న కేశవులు, నర్సి రెడ్డి,శ్రీనివాస చారి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్:** మక్తల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సూర్య దినపత్రిక 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ సమాజంలో వాస్తవాలను ప్రతిబింబిస్తూ ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని చేరవేసేది జర్నలిస్టులేనని వారి అక్షరాలే ఆయుధాలని అన్నారు. ఈ సందర్భంగా సూర్య దినపత్రిక యాజమాన్యానికి సిబ్బందికి పాఠకులకు శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు,ఈ కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తులసిరాజ్,ప్రజా పక్షం విలేఖరి అచ్చప్ప, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వాకిటి నాగరాజు,,పీకే నరసింహ, మాగనూరు మండల సూర్య విలేకరి ఆంజనేయులు, కృష్ణ మండల సూర్య విలేకరి నర్సిములు,గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటర్ నమోదు కేంద్రాన్ని మహబూబ్‌నగర్‌జిల్లా అదనపు కలెక్టర్ మోహన్ రావ్ పరిశీలించారు. శనివారం మండల పరిధిలోని వల్లబురావు పల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో పోలీస్ స్టేషన్లను 251 252లలో కొనసాగుతున్న సవరణ నమోదును వారు తనిఖీ చేశారు. 18 సంవత్సరాలు నిండిన అర్హులందరినీ ఓటరుగా నమోదు చేయాలని బిఎల్‌ఓలు అందుబాటులో ఉండాలని సూచించారు. వందమంది ఓటర్ల జాబితాలను పరిశీలించారు. కొత్త ఓటర్ల నమోదు వివరాలను బిఎల్‌ఓలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజు నాయక్. అంగన్వాడీలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎలక్షన్ వరకు సర్పంచ్‌లను కొనసాగించాలి

**- సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీలత రాజేష్ రెడ్డి - సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పండు గౌడ్**



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పార్లమెంటు ఎలక్షన్ వరకు సర్పంచ్ లను యధావిధిగా కొనసాగించాలని సర్పంచ్ ల సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీలత రాజేష్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని బెక్కర గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివిధ గ్రామ సర్పంచులతో కలిసి మాట్లాడారు, అధికారంలో ఉన్నప్పుడు ఏనాడైనా సర్పంచ్ ల గురించి ఆలోచించని కేటీఆర్ ఓడిన తర్వాత సర్పంచ్ల పై కపట ప్రేమ చూపించడం సరైంది కాదని చురక లంటించారు, సర్పంచులకు గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రాక నాన్న అవస్థలు పడ్డారన్నారు, అనంతరం పాండు గౌడ్ మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రంలో 15 మంది సర్పంచులు బిల్లులు అందక అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకున్నారని, అప్పుడు గుర్తుకురాని సర్పంచులు ఇప్పుడు ఏ విధంగా కేటీఆర్ కు గుర్తొస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు, అధికార మదంతో ఇబ్బందులకు గురిచేసిన సీఎం కేసీఆర్, కేటీఆర్ కు సర్పంచ్ ల ఉసురు తలుగుతుందన్నారు, ఎంపీ ఎలక్షన్ వరకు సర్పంచులకు స్పెషల్ ఇంచార్జి ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు, గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన పెండింగ్ బిల్లులు మంజూరయ్యేలా ప్రభుత్వం కృషి చేయాలని కోరారు, ఈ సమావేశంలో సర్పంచ్ పాండురంగారెడ్డి, లింగారెడ్డి తదితరులు ఉన్నారు.

# సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం: ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**గండీడ్ మేజర్ న్యూస్:** శనివారం గండీడ్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిఆర్టియుటిఎస్ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ను పరిగి ఎమ్మెల్యే డా. టి.రామ్మోహన్ రెడ్డి ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కృషితో మంచి ఫలితాలు వస్తున్నాయని,ప్రభుత్వ పాఠశాలల్లో చదివించేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి,పిఆర్టియుటీఎస్ గండీడ్ మండల అధ్యక్షులు రాజేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి, జనార్ధన్,శ్రీకాంత్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# క్రీడలకు అన్ని విధాల పూర్తి సహకారం అందిస్తా : ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రటెన్నికైట్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఈటెల రాజేందర్ మాజీ ఎమ్మెల్యే, కె ఆర్ వి. శ్యాంసుందర్ ఆదేశాల మేరకు, నారాయణపేట జిల్లా టెన్నికైట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 20న శనివారం మక్తల్ సాయి జ్యోతి ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో బాల బాలికలకు జిల్లా స్థాయి జూనియర్స్ టెన్నికాయిట్( రింగ్ బాల్) ఎంపికలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి విచ్చేసి క్రీడాకారులను పరిచయం చేసుకొని, టెనికైట్ క్రీడలను ప్రారంభించి, క్రీడలకు, క్రీడాకారుల కొరకు అన్ని విధాలుగా పూర్తి సహకారం అందిస్తానని, మక్తల్లో క్రీడలను నిర్వహిస్తూ ఎంతోమంది క్రీడాకారులను తయారు చేసి జాతీయస్థాయికి పంపుచున్న విశ్రాంత బి.గోపాలమును అభినందించారు. రాష్ట్ర బిజెపి నాయకులు బి కొండయ్య మాట్లాడుతూ బాల బాలికలు క్రీడల్లో రాణించి, జాతీయ స్థాయికి ఎదగాలని నా వంతు క్రీడలకు సహకారం అందిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బి. దీప, అధ్యక్షుడు బి.గోపాలం ఎక్స్ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి, చంద్రకాంత్ గౌడ్, తిప్పన్న, బలరాంరెడ్డి, సాయి జ్యోతి పాఠశాల ప్రిన్సిపల్ వెంకటయ్య, చైర్మన్ నర్సింహులు, గోపాల్ రెడ్డి, రవిశంకర్ రెడ్డి, పిఈటిలు రమేష్ కుమార్, అమ్రేష్, రాఘవేందర్, సుజిత, రాకేష్ ,రమణమ్మ, శివ శంకర్, వంశీ, దేవేందర్, 150 మంది బాలబాలికలు జిల్లా నలుమూలల నుండి పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి గణిత క్విజ్ టాలెంట్ టెస్ట్





**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కౌకుంట్ల మండల సర్పంచ్, మరియు తహసిల్దార్, విద్యా కమిటీ చైర్మన్, ప్రధానోపాధ్యాయులు , గ్రామ పెద్దల ఆధ్వర్యంలో మండల స్థాయి గణిత క్విజ్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్టులో 13 మందికి గాను ఆరు మంది విద్యార్థులు, మండల స్థాయి నుండి జిల్లా స్థాయికి ఎంపికైన తెలుగు మీడియం ఇంగ్లీష్ మీడియం విద్యార్థిని,విద్యార్థులు. ఎంపికైన వారిలో జిల్లా పరిషత్ పాఠశాల కౌకుంట్ల గాను, పి. దీపక్ , ఎస్.శ్రివాణి, యు నవ్య, జిల్లా పరిషత్ పేరూరు పాఠశాల బి.ప్రవీణ్ , అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అప్పంపల్లి సాయి చరణ్ , రాఘవేంద్ర విద్యార్థులు మండల స్థాయి నుండి జిల్లా స్థాయికు ఎంపిక అయినారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల మండల సర్పంచ్ స్వప్న కిషన్ రావు, తాసిల్దార్ ఎల్లయ్య, విద్యా కమిటీ చైర్మన్ రాజు, ప్రధానోపాధ్యాయులు సుమన్ మహారాజ్, నాయకులు తుమ్మల శేఖర్ రెడ్డి ,సాంబశివుడు, ప్రభు, గ్రామ పెద్దలు, ముచ్చింతల, అప్పంపల్లి, పేరూరు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఉమామహేశ్వర దేవస్థానాన్ని సందర్శించిన ఎంపీ పోతుగంటి రాములు



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** బ్రహ్మోత్సవాలలో భాగంగా అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామంలోని ఉమామహేశ్వర దేవస్థానాన్ని సందర్శించి మహేశ్వరునికి ప్రత్యేక పూజలు చేసిన నాగర్ కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు ఎంపీకి స్వాగతం పలికిన ఈఓ శ్రీనివాసులు ఆలయ పూజారులు దేవస్థాన అధికారులు అనంతరం దేవస్థానం ప్రాంగణంలో కలియ తిరుగుతూ బ్రహ్మోత్సవాలలో భక్తులకు అందుతున్న సేవల గురించి ఆరా తీశారు భక్తులకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు అనంతరం ఆలయ అధికారులు ఈఓ ఎంపీని సన్మానించి,తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు జరిగింది.ఎంపీ రాములుతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## విద్యా కమిటీపై చర్చించిన తల్లిదండ్రులు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల విద్యా కమిటీపై తల్లిదండ్రులు కాంగ్రెస్ నాయకులు చర్చించారు కొత్త కమిటీ విషయం గురించి హెచ్ ఎం రమాకాంత్ ను అడిగి కాంగ్రెస్ నాయకులు తెలుసుకున్నారు మధ్యాహ్నం వంటలను పరిశీలించారు ఈ కార్యక్రమంలో గోపాల్పేట టౌన్ అధ్యక్షుడు శివన్న ఉపాధ్యక్షుడు వనపర్తి జిల్లా ఆర్టిఐ చైర్మన్ కొంకి రమేష్ యూత్ అధ్యక్షుడు ఎండి బాల పి రు చంద్రశేఖర్ మేస్త్రి బాలయ్య వార్డు సభ్యుడు వెంకటయ్య కాలిక్ శంకర్ బాలయ్య యాదగిరి రమేష్ ధన్వాడ నాగరాజు శివ చిన్న ఇంగ్లీష్ టీచర్ ధర్మరాజు

## శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్



**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా ఇటిక్యాల మండలంలోని పెద్దదిన్నె గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం అంగరంగ వైభవంగా ధ్వజారోహణ మరియు భూదేవి శ్రీనివాసుడి కళ్యాణం మహోత్సవం నిర్వహించారు గ్రామస్తుల పిలుపుమేరకు జిల్లా అడిషనల్ కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు దర్శించుకున్నారు. అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి తీర్థప్రసాదాలు మరియు ఆలయ విశిష్టత గురించి అర్చకులు తెలియజేశారు.

## కన్నె స్వాములకు మాల బట్టలు, మాలలు వితరణ చేసిన ఆనంద్ గౌడ్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** మహాశివరాత్రి సందర్భంగా మాలలు ధరించే శివ కన్నే స్వాములకు మాలలు, బట్టలను ఆదివారం కారువంగా ఆనంద్ గౌడ్ వితరణ చేశారు. కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామానికి చెందిన సతీష్ గురు స్వామి, తోటపల్లి గ్రామానికి చెందిన రాజు గురుస్వామి ఆధ్వరంలో మాలలు ధరిస్తున్న కన్నె స్వాములకు మాల బట్టలు ఇవ్వాలని కోరిన వెంటనే,పట్టణానికి చెందిన ఆనంద్ గౌడ్ మాల బట్టలు ఇప్పించడం జరిగింది.భక్తి శ్రద్ధలతో మాలలు వేసుకొని, శ్రీశైల మల్లికార్జుని ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు, నెల 26 నుండి మండల శివ దీక్షలు ప్రారంభమవుతున్నట్లు ఆనంద్ గౌడ్ తెలిపారు.

## ఇంటింటికి అక్షింతల పంపిణీ



**వడ్డేపల్లి మేజర్ న్యూస్:** వడ్డేపల్లి మండల పరిధిలోని తిమ్మాజి పల్లె గ్రామంలో శనివారం అయోధ్యలోని బాల రాముని దగ్గర పూజలు అందుకున్న అక్షింతలను వడ్డేపల్లి మండలం బిజెపి అధ్యక్షులు నరసింహులు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి అక్షింతలను అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్తు కమిటీ సభ్యులు గ్రామ సర్పంచ్ ఎంపీటీసీ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం
21 జనవరి 2024

## సూరారంలో ఇంటింటికి శ్రీరాముడి అక్షింతలు - సర్పంచ్ పూలమోని నర్సింలు



**బాలానగర్ మేజర్ న్యూస్ :** శ్రీరాముడి ఆశీస్సులు మండల ప్రజలపై ఉండాలని సూరారం గ్రామ సర్పంచ్ పూలమోని నర్సింలు మరియు దుబ్బా కృష్ణయ్య ఆకాంక్షించారు మండల పరిధిలోని సూరారం గ్రామంలో శనివారం ఉదయం అయోధ్య శ్రీ రాముడి అక్షింతలు ఇంటింటికి తిరిగి పంచారు ఈ సందర్భంగా పూలమోని నర్సింలు మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషాన్నిస్తుందని సోమవారము అయోధ్యలో శ్రీరాముని దేవాలయ ప్రారంభోత్సవం జరుగుతుంది కావున హిందువులందరూ భక్తిశ్రద్ధలతో శ్రీరాముని స్మరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూలమోని నర్సింలు, డిప్యూటీ సర్పంచ్ లింగం, దుబ్బ కృష్ణ, శేఖర్, సతీష్, యాదయ్య, నర్సింలు, నందు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థులు గైర్హాజరు కాకుండా బడికి రోజు పంపాలి. విద్యా కమిటీ చైర్మన్ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది ఈనెల 29 రోజు విద్యార్థుల తల్లిదండ్రులు తప్పకుండా హాజరు కావాలి. ఎస్ఎస్సి విద్యార్థులకు స్పెషల్ క్లాస్ మరియు రోజువారి ఎగ్జామ్స్ నిర్వహిస్తున్నాము ఈ సందర్భంగా 27 తేదీన శనివారం నో బ్యాక్ డే రోజు పదో తరగతి విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు సమావేశం నిర్వహించి, విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు సుమన్ మహారాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల మండల సర్పంచ్ స్వప్న కిషన్ రావు, విద్యా కమిటీ చైర్మన్ రాజు, ప్రధానోపాధ్యాయులు సుమన్ మహారాజ్, సాంబశివుడు, శేఖర్ రెడ్డి,గ్రామ పెద్దలు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటి సమావేశం

**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** ప్రతి సంవత్సరం పిబ్రవరి15న మండల కేంద్రంలో నిర్వహించే గిరిజన ఆరాధ్య దైవం సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ కమిటి సన్నాహక సమావేశం సోమవారం రోజు ఉదయం 11-00గ లకు మండల కేంద్రంలోని గిరిజన భవన్ లో నిర్వహిస్తున్నట్లు సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటి సలహాదారులు విస్లావత్ చందర్ నాయక్, కేతావత్ శంకర్ నాయక్, నీల్య నాయక్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం సేవాలాల్ జయంతి రోజైన పిబ్రవరి 15న ప్రభుత్వ సెలువు ప్రకటించాలని వారు కోరారు .ప్రతి ప్రభుత్వ కార్యాలయలలో సేవాలాల్ జయంతి నిర్వహించలని కోరారు.జయంతి ఉత్సవాలకు జిల్లాకు కోటి రూపాయలు ప్రభుత్వం మంజూరు చేయాలి, కావున సేవాలాల్జయంతి ఉత్సవ కమిటి సభ్యులు, సేవాలాల్ యూత్ సభ్యులు సమావేశమునకు హాజరు కావాలని కోరారు.

## కురువ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**వడ్డేపల్లి మేజర్ న్యూస్:** వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్లోని వాసవి కన్యకా పరమేశ్వరి ఫంక్షన్ హాల్ లో వడ్డేపల్లి మండల కుల సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం ప్రధాన కార్యదర్శి కురువ పల్లయ్య ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ అలంపూర్ తాలూకాలో దాదాపు 40 వేలకు పైగా మాదాసి కురువలో ఉన్నారు. కానీ ప్రభుత్వాలు మదాసి కురువలకు ఎస్సీ కులధృవీకరణ పత్రాలు ఇవ్వడం లేదు .కాబట్టి త్వరలోనే భారీ బహిరంగ సభ ద్వారా ప్రభుత్వంపై కొట్లాడి మన కుల ధృవీకరణ పత్రాలు సాధించుకోవాలని అన్నారు. మనమంతా ఎల్లవేళలా ఐక్యంగా ఉండి మన హక్కుల సాధన కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాలూకా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు పెద్ద సోమన్న, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రాముడు, మాజీ తాలూకా అధ్యక్షులు మల్లికార్జున్, మండల అధ్యక్షులు గోకారి, మాజీ సర్పంచ్ ఠాగూర్ కృష్ణ, బూడిదపాడు రాముడు, మనోపాడు చంద్రన్న, నరేష్, పీకేరామాంజనేయులు, మాన్ దొడ్డి వెంకట్రాముడు తిక్కయ్య వడ్డేపల్లి మండల కుల పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఓటరు ఆమోదంతోనే డబల్ ఓట్లు తొలగించాలి - జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్



**గద్వాల మేజర్ న్యూస్:** ఓటరు జాబితాలో డబల్ ఓట్లు ఉన్న వారి ఇంటికి బిఎల్ఓలు వెళ్లి ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి వారి ఆమోదం తోనే ఓటరు జాబితాలో పేర్లు తొలగించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ బూత్ స్థాయి అధికారులకు ఆదేశించారు. శనివారము స్పెషల్ క్యాంపైన్ సందర్భంగా గద్వాల్ నియోజకవర్గంలో పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా బూత్ లెవెల్ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది చొరవ చూపాలని సూచించారు. ఓటరు జాబితాలో పేర్ల నమోదు, మార్పులు- చేర్పులకు వీలుగా పోలింగ్ బూత్ల పరిధిలో ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తున్న నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని పలు పోలింగ్ బూత్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గద్వాల నియోజకవర్గం పరిధిలో మున్సిపాలిటీలో గల 218,264,265, ఎం.ఎ.ఎల్ డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గల పోలింగ్ కేంద్రాలను 244, 245, 246, 247, జమ్మిచేడు ప్రభుత్వ పాఠశాలలో 298,299,300,301 పోలింగ్ కేంద్రాలను సందర్శించి ప్రత్యేక శిబిరాల నిర్వహణ తీరుతన్నులు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రంలో బి.ఎల్.ఓ.ల వద్ద ఓటరు జాబితా, అవసరం మేర ఫారం-6,7,8 అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఆర్.ఐ వెంకటేశ్వర్ రెడ్డి, సూపర్వైజర్స్ మృదుల వర్షిణి బాబా, మదన్ మోహన్, బిఎల్ఓలు అరుణ, పద్మ. పుష్ప, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## కేశంపేట గ్రామాన్ని సందర్శించిన కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవార్



**రేవల్లి మేజర్న్యూస్:** రాబోయే ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల నమోదు కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక సంక్షిప్త జాబితా సవరణలో భాగంగా రెండు రోజులపాటు చేపట్టిన ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవార్ శనివారం మండల పరిధిలోని కేశంపేట గ్రామంలో ఏర్పాట్లను పరిశీలించారు. గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను పరిశీలించారు , తరగతి గదులకు వెళ్లి ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థుల తో మాట్లాడుతూ వారికి తగు సూచనలు చేశారు. వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటర్ నమోదు కేంద్రాన్ని పరిశీలించి ,శనివారం, ఆదివారాల్లో ఓటర్ నమోదు కార్యక్రమాలను చేపట్టాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించిన నేపథ్యంలో. ఆయా గ్రామాల్లో ఉన్న 18 ఏళ్లు నిండిన యువతి యువకులు ఓటర్ నమోదు చేసుకోవాలని, 18 ఏళ్లు నిన్న ప్రతి ఒక్కరికి ఓటు తమ ప్రాథమిక హక్కు అని, ఓటు హక్కు ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలని స్థానిక రేవల్లి తహసిల్దార్ లక్ష్మీదేవి కి కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవార్ సుచించారు, కలెక్టర్ వెంట గ్రామ పంచాయతీ సెక్రెటరీ శ్రావణ్ కుమార్, సర్పంచ్,తో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మితో పేదింటి ఆడబిడ్డలకు భరోసా : ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**గండీడ్ మేజర్ న్యూస్:** కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకంతో పేదింటి ఆడబిడ్డలకు కాంగ్రెస్ ప్రభుత్వం భరోసాని ఇస్తుంది అని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి అన్నారు. శనివారం గండీడ్ ఎంపీడీవో కార్యాలయంలో 38 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి పథకంతో పేదింటి ఆడబిడ్డలకి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అండగా ఉంటుందని, రానున్న రోజులలో ఒక లక్ష రూపాయలు మరియు తులం బంగారం ఇవ్వడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అదేవిధంగా ప్రభుత్వ అధికారులు కృషి చేయాలని అన్నారు. అభివృద్ధిలో వెనుకబడిన చెంచు కుటుంబాల కేంద్ర,రాష్ట్ర నిధులతో అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, గండీడ్, మహమ్మదాబాద్ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి,కేఎం. నారాయణ, ఎమ్మార్వో నాగలక్ష్మి, ఇంచార్జ్ ఎంపీడీవో శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు కారం సినిమాలో విలన్ల పేర్లు మార్క్స్, లెనిన్ పేర్లను తొలగించాలి : ఎస్.ఎఫ్.ఐ

### - భగత్ సింగ్ విగ్రహం డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ దిష్టి బొమ్మ దగ్ధం చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** గుంటూరు కారం సినిమాలో విలన్ల పాత్రలకు కమ్యూనిస్టు మహాయోధులైనటువంటి మార్క్స్ ,లెనిన్ పేర్లు పెట్టడం తీవ్ర అభ్యంతరకరమనీ భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) మహబూబ్ నగర్ జిల్లా కమిటీ అభిప్రాయపడ్డాయి. సిట్టి కాంప్లెక్స్ లో ఉన్న భగత్ సింగ్ విగ్రహం ముందు సినిమా డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగిందని వారు అన్నారు. ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ, గుంటూరు కారం సినిమా చిత్ర బృందం, డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాసు తక్షణమే క్షమాపణ చెప్పాలి. సినిమాలో విలన్ల పాత్రలకు సంబంధించి సమ సమాజం కావాలని ఆకలి, పేదరికం పోవాలని కోరుకున్న మార్క్స్,లెనిన్ పేర్లు పెట్టడం వారిని అవమానించడమే. సినిమాలో మహనీయులను అగౌరపరిచే విధంగా ఉన్న సన్నివేశాలను తక్షణమే తొలగించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది. ప్రస్తుతం ఉన్నటువంటి పెట్టుబడిదారీ విధానాల ఆలోచనలు కనుగుణంగా సినిమాలు తీయడం పలువురి డైరెక్టర్లకు ఆనవాయితీగా మారింది. వాస్తవాలను వక్రీకరించే విధంగా సినిమాలు వస్తున్నాయి. మరీ ముఖ్యంగా నేడు వస్తున్న సినిమాలు చరిత్రను వక్రీకరణ చేసి తీసుకున్నారు. త్రివిక్రమ్ శ్రీనివాస్ కు నిజంగా సిద్ధ శుద్ధి ఉంటే ప్రపంచ మానవాళి,విప్లవాలకు దారులు చూపిన మార్క్స్ లెనిన్ల జీవితాల ఆధారంగా సమాజ గమనానికి ఉపయోగపడే విధంగా సినిమాలు తీయగలరా అని ప్రశ్నించారు.? మార్క్స్, లెనిన్ రచించిన సిద్ధాంతం ఆధారంగా అనేక దేశాల్లో విముక్తి పోరాటాలు జరిగాయని, పేదరికం నుండి విముక్తి పోందారని అలాంటి మహోన్నత వ్యక్తులు పేర్లను విలన్లుకు పెట్టడం సిగ్గుచేటు తివిక్రమ్ తక్షణమే వాటిని తొలగించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది.లేకపోతే థియేటర్లు ఎదుట ప్రత్యక్ష ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భరత్ నాయకులు నందు రాము సురేష్ రమేష్ శ్రీను బాలకృష్ణ శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నాయకుని కలిసిన దండోరా నాయకుడు



**వడ్డేపల్లి మేజర్ న్యూస్:** వడ్డేపల్లి మండల పరిధిలోని కొంకల గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు కొంకల భీమన్న గత పదహైదు రోజుల క్రితం తీవ్ర బ్రెయిన్ స్ట్రోక్ తో ఇబ్బందులు పడుతూ ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లా కేంద్రంలోని ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందిన అనంతరం స్వగ్రామం కొంకల కు వచ్చిన విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేడికొండ సామేలు శనివారం భీమన్న నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. అదేవిధంగా భీమన్న ఆరోగ్యం పట్ల త్వరగా కోలుకోవాలని ఆస్పత్రి ఖర్చుల నిమిత్తమై ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో ఏబిసిడి వర్గీకరణ సాధించుటలో భాగంగా కొంకల భీమన్న పాత్ర కీలకమైనదని,మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఎప్పుడు ఏ పిలుపునిచ్చినా వెంటనే ఉద్యమం లో జిల్లా తరపున క్రియాశీలకంగా పనిచేసే గొప్ప నాయకుడు భీమన్న అని అన్నారు.అలాంటి నాయకుడు తీవ్ర బ్రెయిన్ స్ట్రోక్ తో బాధపడుతూ మంచాన పడడం చాలా బాధేస్తుందని అన్నారు.భీమన్న త్వరగా కోలుకుని మళ్ళీ మనలో కలిసిపోయి ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో భాగస్వాములవుతారని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.భీమన్న ఆరోగ్యం పట్ల భగవంతుడి ఆశీర్వాదం నిత్యం ఉండాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేడికొండ సామేలు అన్నారు.

## అండర్ 17 బాక్సింగ్ విభాగంలో సంజీవ సిల్వర్ మోడల్




**అలంపూర్ మేజర్ న్యూస్:** లిసెవెంత్ ఇంటర్ సొసైటీ లీగ్ లో అండర్ 17 బాక్సింగ్ విభాగంలో సంజీవ సిల్వర్ మెడల్ సాధించడం జరిగింది. ఐజ పట్టణానికి చెందిన కాంగ్రెస్ లీడర్ బొక్కు దేవరాజు గారి కుమారుడు సంజీవ కరీంనగర్‌లోని సైనిక్‌స్కూల్లో పదోతరగతి చదువుతున్నాడు. అదిలాబాద్ జిల్లాలోని ఉట్నూరులో జరుగుతున్న %×ూా% బాక్సింగ్ అండర్ 17 విభాగంలో పాల్గొని సిల్వర్ మెడల్ సాధించడం జరిగింది.

## పేకాట స్థావరం పై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు



**మరికల్ మేజర్‌న్యూస్:** జిన్నారం గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు డబ్బులతో పందెం పెట్టుకొని పేకాట ఆడుతుండగ టాస్క్ ఫోర్స్ పోలీసులు పక్క సమాచారం మేరకు పేకాట ఆడుతున్న వ్యక్తులపై దాడులు నిర్వహించి 13 మంది వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుండి 29,760 నగదు రూపాయలు. 13 సెల్ ఫోన్లు. 8 టూవీలర్లను. పేక ముక్కలను స్వాధీనం చేసుకుని మరికల్ పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగింది. ఎస్సై హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ డబ్బులు పందెం పెట్టుకొని పేకాట ఆడుతున్న 13 మంది వ్యక్తులపై గేమింగ్ ఆక్ట్ ప్రకారం కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

## అక్రమ ఇసుక డంపును సీజ్



**మాగనూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నేరడగం గ్రామ శివారులోని పెద్ద వాగు వద్ద అక్రమంగా డంప్పు చేసిన ఇసుకను శనివారం మాగనూరు తాసిల్దార్ సతీష్ కుమార్ సీజ్ చేసినట్లు తెలిపారు. తాహసిల్దార్ వివరాల ప్రకారం ఇసుక అక్రమ రవాణా చేయుట కోసం అక్రమార్కులు శనివారం తెల్లవారుజామున వాగు పక్కలో ఇసుకను డంపు చేయగా విశ్వసనీయ సమాచారంతో పోలీసుల సహకారంతో ఇసుక డంపు సీజ్ చేసి పంచనామ నిర్వహించి. ఇసుకను పోలీసు స్టేషన్ తరలించి పోలీసులకు అప్పజెప్పడం జరిగింది అన్నారు. అక్రమంగా ఇసుకను డంపు చేసిన వ్యక్తులను పట్టుకొని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేయాలని తాసిల్దార్ పోలీసులకు చెప్పినట్లు వారు తెలిపారు ఇసుక టంపు సీజ్ చేసిన వారిలో ఎస్సై మల్లేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, హెడ్ కానిస్టేబుల్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్‌ను బాధితుడికి అప్పగింత : ఎస్సై సి కురుమయ్య



**నర్వ మేజర్‌న్యూస్:** మండల పోలీస్‌స్టేషన్ పరిధిలోని కల్వల గ్రామానికి చెందిన మ్యాతరి శాంతకుమార్ భీమన్న మరియు లంకాల గ్రామానికి చెందిన పరశురాం చిన్న గాలెన్న తమ ఫోన్లు ఎక్కడో పడిపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు సీఈఐఆర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసి ఫోన్లు గుర్తించి శనివారం రోజు బాధితులకి ఎస్సై సి కురుమయ్య అందజేశారు. ఎస్సై సి కురుమయ్య మాట్లాడుతూ ఎవరైనా వారి ఫోన్ పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలను సీఈఐ ఆర్‌లో నమోదు చేయాలన్నారు. దీనిద్వారాఫోన్‌నుపొందే అవకాశం ఉంటుందన్నారు.

## హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో అక్షింతలు పంపిణీ



**ఇటిక్యాల మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లాఎర్రవల్లిమండల కేంద్రంలో అయోధ్య రామ మందిర అక్షింతల కార్యక్రమాన్ని హనుమాన్ యూత్ సభ్యులుగ్రామ పెద్దలు. యువకుల. సమక్షంలో శనివారం ఆంజనేయ స్వామి అలయ ప్రత్యేక పూజలు చేసి. దేవాలయం చుట్టూ ప్రదక్షణ చేసి జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ గ్రామ వీధుల్లో తిరుగుతూ గడప, గడపకు అయోధ్య బలరాముని అక్షింతలు అందచేస్తు వాటి యొక్క విశిష్టత తెలియ చేస్తూ సోమవారం శ్రీశ్రీశ్రీబాల రాముని ప్రతిష్ట సందర్భంగా పూజలో వాడుకోవాలని తెలియచేశారు.

## ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి వినతి





**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** తెలంగాణ ఆశా వర్కర్ల యూనియన్ సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో ఆశా వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం 18 వేల రూపాయలు. పెండింగ్‌లో ఉన్న డిసెంబర్ నెల పారితోషికాలు చెల్లించాలంటూ తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మల్లేష్ ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కే రజిత మాట్లాడారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆశ వర్కర్లకు డిసెంబర్ నెల వేతనాలు చెల్లించలేదు వెంటనే ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు గత ప్రభుత్వం ఆశా వర్కర్లకు ప్రతి నెల 5వ తేదీ లోపు జీతాలు చేయించేదని గుర్తు చేశారు ప్రతినెలా మొదటి వారంలో చెల్లించాల్సిన పిల్లల ఫీజులు కుటుంబ అవసరాల కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది అని ఇక పండుగల సందర్భంగా అయితే అప్పు చేసి మరీ పండుగలు జరుపుకునే పరిస్థితికి ఆశా వర్కర్లు నెట్టబడుతున్నారు ప్రభుత్వము స్పందించి ఇప్పటికైనా ఆశా వర్కర్లకు పారితోషికాలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు అచ్చంపేట ఆర్డీఓ ఆఫీసులో ఆర్ ఐ రాములుకి ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో ఆశా వర్కర్లు చంద్రకళ రాజ్యలక్ష్మి కమల భాగ్యమ్మ రజిత బుజ్జమ్మ కల్పన వెంకటమ్మ లక్ష్మి పారిజాత లక్ష్మి వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నో శతాబ్దాల భారతీయుల కల సాకారం : మాజీ ఎంపీపీ అన్మగల్ల నర్సింలు, వనపర్తి వెంకటయ్య





**రాజాపూర్, మేజర్ న్యూస్:** అయోధ్య రామమందిరంలో బాలరాముడి ప్రతిష్ట ప్రతి ఒక్క హిందువు గర్వించదగ్గ విషయమని, ఎన్నో శతాబ్దాల హిందువుల కళ నెరవేరుతోందని అప్పట్లో అయోధ్యలో బాబ్రీ మసీదు కూల్చివేతకు కర సేవకులుగా వెళ్లిన రాజాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ నర్సింలు, వనపర్తి వెంకటయ్యలు పేర్కొన్నారు. 1990 మే నెల పదవ తేదీన మొదటిసారిగా అయోధ్యకు కరసేవకులుగా వెళ్లినట్టు వారు తెలిపారు. అప్పటి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి మూలాయం సింగ్ యాదవ్ నేతృత్వంలో కర సేవకులను అయోధ్యకు రాకుండా ఎన్నో ఆటంకాలు కలిగించి.. కరసేవకులను జైలులో ఉంచారన్నారు. అయినా సరే తప్పించుకొని అప్పట్లో అయోధ్యకు వెళ్లిన కరసేవకులను చంపివేశారని. 1992 డిసెంబర్ 6న మళ్లీ భారతదేశంలోని హిందువులు కరసేవ చేయాలని బాబ్రీ మసీదును కూలగొట్టాలని దృఢ సంకల్పంతో కర సేవకు వెళ్లామని పేర్కొన్నారు. కర సేవకు వెళితే చంపేస్తారని తెలిసినా కర సేవకు వెళ్లామని. అప్పుడు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన మంత్రిగా పివి నరసింహారావు, అలాగే ఉత్తర ప్రదేశ్ లో బిజెపి ప్రభుత్వ ముఖ్యమంత్రిగా కళ్యాణ్ సింగ్ ఈ ఇద్దరి వల్ల 1992లో వెళ్లిన కర సేవకులకు ఎలాంటి హాని తలపెట్టకుండా కర సేవకు అనుమతి ఇచ్చారన్నారు. ఆరోజు డిసెంబర్ 5 రాత్రి 8 గంటల సమయంలో అంతకు ముందే ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ పెద్దలు సూచించిన అంశాలను మదిలో పెట్టుకుని తెల్లవారేసరికి బాబ్రీ మసీదును కూలగొట్టామని, అందులో మా పాత్ర ఉన్నందుకు ఎంతగానో గర్వపడుతున్నామని అన్నారు. కర సేవకు వెళ్లిన వారిలో మాజీ ఎంపీపీ నర్సింలుతో పాటు పోస్ట్ వెంకటయ్య, రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన రామచంద్రయ్య టీచర్ కూడా ఉన్నారు. బాబ్రీ మసీదు కూల గొట్టాక... అయోధ్య పై ఎన్నో హెలికాప్టర్లు చెక్కర్లు కొడుతుంటే. బాంబులు వేస్తారేమోనని భయబ్రాంతులకు గురయ్యామని కొందరు పెద్దలు రక్షించి తిరిగి క్షేమంగా ఇంటికి పంపించారన్నారు. అక్కడి పరిస్థితులను గమనిస్తే రామయ్య ఇక్కడే జన్మించారని అనడానికి అనేక ఉదాహరణలు మా కళ్ళకు కనిపించాయన్నారు. బాబ్రీ మసీదులో హనుమంతుడి ఆనవాళ్లు కనిపించాయని, ఆ రోజే ఎప్పటికైనా రామమందిరం నిర్మించి తీరుతారని.. అది జరిగి తీరుతుందని వారు పేర్కొన్నారు. అందులో రాజాపూర్ గ్రామస్తుల పాత్ర ఉన్నందుకు మనమందరం అదృష్టవంతులమని వారున్నారు. ప్రతి ఇంట్లో జనవరి 22న సోమవారం బాల రాముడి ప్రతిష్టను పురస్కరించుకుని ఐదు జ్యోతులు వెలిగిద్దామని.. ఆ బాల రాముడి కృపకు పాత్రులమవుదామని వారు కోరారు. అలాగే 1990వ సంవత్సరంలో మృతి చెందిన కర సేవకులకు ప్రభుత్వం గుర్తించి ఆ కుటుంబాలను ఆదుకోవాలని ఎక్స్ ట్విట్టర్ వేదికగా భారత దేశ ప్రధాని నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేయనున్నట్లు మాజీ ఎంపీపీ నర్సింలు పేర్కొన్నారు.

## ఓటరు నమోదు కేంద్రాన్ని పరిశీలించిన తాసిల్దార్: ఎన్ అనిల్ కుమార్



**కొత్తపల్లి మేజర్ న్యూస్ :** ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటర్ నమోదు కేంద్రాలను కొత్తపల్లి మండలంలోని తిమ్మారెడ్డిపల్లి గోకుల్ నగర్ నిడ్జింత గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను తహసిల్దార్ పరిశీలించారు. శనివారం మండల పరిధిలోని గ్రామంలోని గ్రామపంచాయతీ తిమ్మారెడ్డిపల్లి లోని పోలింగ్ స్టేషన్ 103, అదేవిధంగా గోకుల్ నగర్ లోని 100 101, మరియు నిడ్జింత 112, 113, 114,115గ్రామంలోని పోలీస్ స్టేషన్లను కొనసాగుతున్న సవరణ నమోదును వారు తనిఖీ చేశారు. 18 సంవత్సరాలు నిండిన అర్హులందరినీ ఓటరుగా నమోదు చేయాలని బిఎల్ఓలు అందుబాటులో ఉండాలని సూచించారు. వందమంది ఓటర్ల జాబితాలను పరిశీలించారు. కొత్త ఓటర్ల నమోదు వివరాలను బిఎల్ఓలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎన్ అనిల్ కుమార్ . అంగన్వాడీలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ నమోదు ప్రత్యేక క్యాంపియన్లను విజయవంతం చేయాలి : కలెక్టర్

**గోపాలపేట మేజర్ న్యూస్ :** రెండు రోజులపాటు నిర్వహిస్తున్న ఓటర్ నమోదు ప్రత్యేక క్యాంపియన్లను విజయవంతం చేయాలని వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్ బి ఎల్ఓలకు సూపర్వైజర్లకు రెవెన్యూ సిబ్బందికి ఆదేశించారు శనివారం గోపాలపేట మండలం తాడిపర్తి గోపాల్పేట పోలింగ్ కేంద్రాలను సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా దరఖాస్తు చేసుకున్న పారాలను జాగ్రత్తగా పరిశీలించి నమోదు చేసుకోవాలని చనిపోయిన ఓటర్లను తొలగించాలని డబల్ ఓట్లు ఉన్న వారిని తొలగించాలని ఏమైనా లోపాలు ఉంటే సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు ఓటర్లకు సంబంధించి ఫోటోల పరంగా భౌగోళిక పరంగా ఉన్న ఎర్రర్స్ తొలగించి ఆన్లైన్లో తక్షణమే అప్లోడ్ చేయాలని అధికారులకు ఆదేశించారు మండల పరిధిలోని తాడిపర్తి లో 250, 251, 252 పోలింగ్ కేంద్రాలను గోపాల్పేట గ్రామంలోని 262 267 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు 2024 జనవరి వరకు 18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి ఒక్కరూ కొత్తగా ఓటు నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు ఫారం 8 ద్వారా సవరించాలని సూచించారు గోపాల్పేట జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల ను పరిశీలించారు కలెక్టర్ వెంట తహసిల్దార్ శ్రీనివాసులు అరేయ్ యాదయ్య బిఎల్ఓ శివకుమార్ హెచ్ఎం రమకాంత్ తిలక్ రెడ్డి ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ తదితరులున్నారు.

## స్టాక్ పాయింట్‌ను పరిశీలించిన సివిల్ సప్లై అధికారులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని వంగూరు మండలం రంగాపూర్ దేవేంద్ర రైస్ మిల్ స్టాక్ పెయింట్ ను సివిల్ సప్లై అధికారులు శనివారం పరిశీలించారు. ఎన్ని ఎసికల ధాన్యం వచ్చింది, ఎంత బియ్యం పెండింగ్ ఉంది అనే వివరాలు సివిల్ సప్లై అధికారులు పూర్తిస్థాయిలో సేకరించలేకపోయారు, దీనికి సంబంధించిన డాటా జిల్లా అధికారి కార్యాలయంలో ఉందని దాటవేశారు, పూర్తి సమాచారం కోసం ఒకటి, రెండు రోజుల్లో ఇస్తామని సివిల్ సప్లై డిటి రవికుమార్ తెలిపారు. సీఎంఆర్, ఎఫ్‌సిఐకి ఎంత బియ్యం పెండింగ్ ఉంది, దానికి సంబంధించిన దాన్యం స్టాక్ పాయింట్ లో ఉందా అన్న విషయం పూర్తిస్థాయిలో పరిశీలించి చెప్తామని సివిల్ సప్లై డిటి రవికుమార్ తెలిపారు. పరిశీలించిన వారిలో ఏఎస్ఐ, పోలీస్ సిబ్బంది, సివిల్ సప్లై సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రైతు బీమా చెక్కును అందజేసిన ఎమ్మెల్యే



**గద్వాల మేజర్ న్యూస్ :** జిల్లా ఇటికాల మండలంలోని నాగమ్మ కుటుంబానికి ఐదు లక్షల రైతు బీమా చెక్ ను శనివారం ఎమ్మెల్యే విజయుడు అందజేశారు చాగాపురం గ్రామంలో మునెన్న గారి భార్య నాగమ్మ గారు గత కొన్ని రోజుల క్రితం మరణించడంతో ఎమ్మెల్యే విజయుడు వారి కుటుంబానికి వెళ్లి వారికి ధైర్యం చెప్పి వారిని పరామర్శించి రైతు బీమా ఐదు లక్షల చెక్కు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశ పరీక్ష దరఖాస్తు గడువు పొడిగింపు

**జడ్చర్ల, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ,బిసి, జనరల్ గురుకుల పాఠశాలల్లో రాబోవు విద్యా సంవత్సరానికి గాను ఐదో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు గడువు ఈనెల 23వ తేదీ వరకు పొడిగించినట్టుగా బాలనగర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల ప్రిన్సిపల్ టీ.శ్రీధరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతూ, ఇప్పటి వరకు దరఖాస్తు చేయని విద్యార్థులువెంటనే ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11వ తేదీన ఉంటుందని, విద్యార్థుల తల్లిదండ్రులు గడువు పొడిగింపు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## న్యాయ సదన్ సేవలు విస్తృతం చేయాలి
### - సీనియర్ సివిల్ జడ్జీ సంధ్యారాణి



**పాలమూరు మేజర్‌న్యూస్:** న్యాయ సేవా సదన్ ద్వారా నిర్వహించబడే కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సీనియర్ సివిల్ జడ్జి ,న్యాయ సేవ సదన్ కార్యదర్శి ఎం సంధ్యారాణి అన్నారు. శనివారం జిల్లా న్యాయసేవసదన్ భవనంలో ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు .చట్టాలపై ప్రజలకు అవగాహన పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్, జైలు విజిట్ న్యాయవాదులు చేపడుతున్న కార్యక్రమాలు కేసుల పురోగతిపై సమీక్షించారు కేసుల పురోగతిపై ఎప్పటికప్పుడు న్యాయవాదులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ రఘుపతి, అదనపు డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు యోగేశ్వర్, మల్లారెడ్డి, రాజేష్ ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## బిఎల్ఓలు క్షేత్రస్థాయిలో పనిచేయలి
### తహసీల్దార్ జయరాములు



**మద్దూరు మేజర్ న్యూస్ :** ఓటరు జాబితాలో డబుల్ ఓట్లు ఉన్న వారి ఇంటికి బిఎల్ ఓలు వెళ్లి ఫీల్డ్ వెరిఫికేషన్ చేయాలనీ తాహసిల్దార్ జయరాములు అన్నారు రెండు రోజుల పాటు స్పెషల్ క్యాంపైన్ సందర్భంగా శనివారము రోజు మండలం లో పోలింగ్ స్టేషన్ లను అయన పరిశీలించారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా బూత్ లెవెల్ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది చొరవ చూపాలని సూచించారు. ఓటరు జాబితాలో పేర్ల నమోదు, మార్పులు- చేర్పులకు వీలుగా పోలింగ్ బూత్ ల పరిధిలో ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తున్న నేపథ్యంలో మండలంలో పలు పోలింగ్ బూత్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అవసరం మేర ఫారం-6,7,8 అందుబాటులో ఉన్నాయన్నారు.

## పంచాయతీ రాజ్ శాఖ పెండింగ్‌లో ఉన్న పనులు త్వరతగతిన పూర్తి చేయాలి
### - కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో మంజూరు అయి పెండింగ్ లేదా ప్రోగ్రెస్ లో ఉన్న పనుల్ని త్వరతగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. శనివారం కలెక్టరేట్ లో పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో జరుగుతున్న పనులపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా 'మన ఊరు మన బడి'లో భాగంగా పెండింగ్ లో ఉన్న పనుల్ని త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మరమ్మతులకు సంబంధించి 13 పనులు మంజూరు కాగా 11 పూర్తయ్యాయని అధికారులు కలెక్టర్ కు చెప్పగా మిగిలిన పనుల్ని కూడా త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. జాతీయ ఆరోగ్య మిషన్ 15 వ ఆర్థిక సంఘం కింద 62సబ్ సెంటర్లు మంజూరయ్యాయని.. వాటికి సంబంధించి భూ సేకరణలో సమస్యలుంటే పరిష్కారం దిశగా ఎమ్మార్వో లకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. ఎంఎన్ఆర్జీఎస్ కింద మంజూరైన 100 గ్రామ పంచాయతి భవనాలు, ఎస్టీఎస్డీఎఫ్ కింద మంజూరైన 21 గ్రామ పంచాయతి భవనాలు తొందరగా పూర్తి చేయాలనీ ఆదేశించారు. అదేవిధంగా నిర్మాణ దశలో ఉన్న డబల్ బెడ్ రూమ్ పనుల్ని కూడా త్వరగా పూర్తి చేయాలనీ ఆదేశించారు. ఎస్డీఎఫ్ గ్రాంటు కింద ఇంకా ప్రారంభం కాని పనుల్ని ఇపుడే గ్రౌండ్ చేయవద్దని సూచించారు. కాగా, సమావేశానికి హాజరు కాని ఇద్దరు ఎడ్యుకేషన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇంజనీరింగ్ ఏఈలకు షోకాస్ నోటీసులు జారి చేసారు. ఈ సమావేశంలో పంచాయతి రాజ్ ఈఈ మల్లయ్య, డాక్టర్ సాయినాథ్ రెడ్డి, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

## దేవాలయాలలోనే మానసిక ప్రశాంతత
### - రామగిరి దేవాలయానికి మూడు లక్షల విరాళం - కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కాయితీ ఆశాదీప్ రెడ్డి







**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** దేవాలయంలోనే మానసిక ప్రశాంతత దొరుకుతుందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కాయితి ఆశాదీప్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని రఘుపతిపేట గ్రామ పంచాయతీలోని రామగిరి దేవాలయ అభివృద్ధి కోసం ఆలయ చైర్మన్ భూషమోని భీమయ్య కు మూడు లక్షల రూపాయల చెక్కు ను విరాళంగా అందజేశారు, ఈ సందర్భంగా ఆశాదీప్ రెడ్డి గ్రామ ప్రజలతో కలిసి దేవాలయాన్ని సందర్శించారు, వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, అదేవిధంగా మైసమ్మ అమ్మవారికి దర్శించుకుని కొబ్బరికాయ కొట్టారు, అనంతరం ఆశాదీప్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి మూడు లక్షలు విరాళం అందించడం జరిగిందని ఆశాదీప్ రెడ్డి పేర్కొన్నారు, ప్రతి ఒక్కరూ దైవ మార్గంలో నడవాలని సూచించారు, ప్రతిరోజు కొంత సమయం దేవాలయంలోనే గడిపేందుకు సమయం కేటాయించాలన్నారు, నియోజవర్గంలో దేవాలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నట్లు ఆశాదీప్ రెడ్డి తెలిపారు, ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగిఉన్నప్పుడే సమాజం మెరుగుపడుతుందన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేణుక బాలస్వామి, ఉపసర్పంచ్ నాగరాజు, తర్నికల్ సర్పంచ్ పాండు గౌడు, దేవాలయ వైస్ చైర్మన్ దేవతల వెంకటయ్య, అంజయ్య గౌడు, హరీష్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, ఆశాదీప్ రెడ్డి యువజన నాయకులు అశోక్, నందు యాదవ్ తదితరులు ఉన్నారు.

## కాకర్ల పహాడ్ నర్సరీ, సెగ్రిగేషన్ షడ్‌ను పరిశీలించిన కలెక్టర్ రవి నాయక్





**నవాబ్ పేట మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కాకర్ల పహాడ్ రుద్రారం గ్రామ పంచాయతీ పరిధిలోని మొక్కలు పెంచే నర్సరీ సెగ్రిగేషన్ షడ్ ను జిల్లా కలెక్టర్ రవి నాయక్ పరిశీలించారు.మొక్కల పెంపకం కోసం ప్రత్యేక చొరవ తీసుకుని పెంచాలని సర్పంచ్ జంగమ్మ లలితమ్మ పంచాయతీ కార్యదర్శి లకు పలు సూచనలు చేశారు.సెగ్రిగేషన్ షెడ్‌లో తడి చెత్త పోడి చెత్త వేరు చేసి గ్రామ పంచాయతీ ఆదాయం పెంచుకునేందుకు కృషి చేయాలని ఆదేశించారు.దీంతో పాటు ఓటరు నమోదు కార్యక్రమం పకడ్బందీగా అమలు చేయాలి అని ఆయా గ్రామాల బీఎల్ఓ లకు సూచించారు.డబుల్ ఓటరు మరియు చనిపోయిన ఓటర్లను గుర్తించి తీసివేయాలి అని అన్నారు.ఈ ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మల్లికార్జున రావు యంపీడీఓ శ్రీలత ఏపీఓ జ్యోతి గిర్దావారు గోవర్ధన్ సిబ్బంది కాకర్ల పహాడ్ నర్సింహులు బీఎల్ఓ లు తదితరులు ఉన్నారు.

## ఆలయ భూముల కౌలు బకాయిలు చెల్లించని కౌలు దారులపై చర్యలు తప్పవు
### - ఆలయ ఈవో పురేందర్ కుమార్





**అలంపూర్ మేజర్ న్యూస్:** శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయమునకు చెందిన కొన్ని భూములను ఈ రోజు ఆలయ ఈ.ఓ. పురెందర్ కుమార్, చైర్మన్ చిన్న క్రిష్ణయ్య గారు పరిశీలించారు. ఈ భూములలో కంప చెట్లు పెరిగి కొంత భాగం సాగుకు అనువుగా లేకుండా ఉండడాన్ని గమనించడం జరిగినది. వీటిని తొలగిస్తే సాగు భూమి మరింత పెరిగి, కౌలు ద్వారా ఆదాయం కూడా పెరిగే అవకాశం వుందని, కావున ఆలయ భూములలో పెరిగిన కంప చెట్లను జే.సి.బి. సహాయముతో తొలగించుటకు చర్య తీసుకుంటాము. అంతే కాకుండా గత 10 సంవత్సరములు గా ఆలయ భూముల కౌలు బకాయి వున్న కౌలు దారులు, బకాయి వున్న మొత్తము ను త్వరగా చెల్లించాలని లేకపోతే న్యాయ పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.